# దేవుడు మనకు తోడు

"దేవుడు మనకు తోడు" అని అర్థమిచ్చు ఇమ్మానుయేలు అను పదము బైబిల్లో నాల్గు సార్లు కనబడుతుంది. మూడు సార్లు (యెషయా 7:14; 8:8, 10) దీనికి ప్రతికూలమైన, వినాశకారి భావముంది: దేవుడు మనతో ఉన్నది మనలను శిక్షించడానికి. ఒకసారి మాత్రం (మత్తయి 1:23) అనుకూలమైన నిర్మాణాత్మక భావముంది: దేవుడు మనతో ఉన్నది మనలను దీవించడానికి.

**దేవుడు మనతో మనలను శిక్షించడానికి ఉన్నాడు**

ఇమ్మానుయేలు అనే పదం ఉపయోగింపబడిన తొలిసారి, యెషయా 7:14 మిశ్రిత దీవెనను వివరిస్తుంది. రాజైన ఆహాజు మోసగించేవాడు. ఆహాజు ఏలుతున్న యూదా రాజ్యాన్ని సిరియా, ఇశ్రాయేలు రాజ్యాలు కూలద్రోయ లేవు. ఆహాజు, దుష్టుడై, విగ్రహారాధకుడై, యెషయా చెప్పిన మాటలను లక్ష్యపెట్టలేదు, దుష్టుడైన ఆహాజు దేవుని యందు విశ్వాసముంచలేదు.

దేవుడు యూదాను విడిపిస్తాడనే రుజువు కొరకు ఆహాజు ఏ సూచక క్రియనైనా అడుగవచ్చు. అది "పాతాళమంత లోతైనను సరే ఊర్ధ్వలోకమంత ఎత్తయినను" సరే అని యెషయా చెప్పాడు (యెషయా 7:11బి). సూచన నడగడానికి ఆహాజు నిరాకరించాడు. సిరియా, ఇశ్రాయేలుకు విరోధంగా శక్తివంతమైన అష్షూరుతో సంప్రదింపులుచేసి లంచమివ్వ బూనిన ఆహాజు, "నేను అడుగను యెహోవాను శోధింపనని" బూటకపు పలుకులు పలికాడు (యెషయా 7:12). అలాటి మోసయుక్తమైన దానితో దేవుడు విసిగిపోతాడు, మరియు అతనికి సహాయం చేయబూనిన ఆయన శాంతం క్షీణించి పోయింది. అడగని సూచననే ఆ దుష్టుడైన ఆహాజుకు యిస్తానని దేవుడు ప్రకటించాడు, అది శిక్షించే సూచన: "కాబట్టి ప్రభువు తానే యొక సూచన మీకు చూపును ఆలకించుడి, కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును." ఒకా నొక ప్రత్యేకమైన యౌవ్వన స్త్రీ, *ha'almah,* అని పిలువబడేది, దానికి భావం "యువతి," "యౌవ్వన స్త్రీ" లేక "కన్య"[1] తల్లియౌతుంది మరియు ఆమె తన కుమారునికి "దేవుడు మనకు తోడు" అని అర్థమిచ్చునట్టి ఇమ్మానుయేలు అని పేరు పెట్టును. ఆహాజు దినముల యొక్క సందర్భంలో, ఆ "బిడ్డ" యొక్క పేరు శిక్షను ప్రకటించింది. దేవుని యొక్క సందర్శనను బట్టి, యూదా కరవు, ఇబ్బంది, ముండ్లను అనుభవిస్తుంది. ఆహాజుకు వెనువెంటవచ్చు భయాలు తొలగింపబడతాయి, కాని అతని దుష్టత్వము, వేషధారణ ప్రతీకారం పొందుతాయి: అష్షూరు యూదా పట్టణములను కూలద్రోసి, యెరూషలేమునే ముట్టడి వేస్తుంది. కరవు దాని వెంటవస్తుంది. ఒక మనుష్యుడు ఆవును బ్రతికించుకో గలిగినట్లయితే, దేశమందు అడవి తేనెను కనుగొనగలిగినట్లయితే, పెరుగును తెనెయు

అనే అచ్చుటచ్చుట కొంచెముగానున్న ఆహారంతో బ్రతుకగలుగుతాడు. ప్రవచింపబడిన సూచనయైన ఇమ్మానుయేలను ప్రత్యేకమైన కుమారుడు తానే ఆ పరిమితి భోజనానికి దించబడతాడు. ఇమ్మానుయేలను పదం యొక్క తొలి ప్రయోగంయొక్క సందర్భంలో, చేదు తీపితో – ఎక్కువగా చేదుతో కూడినదై యుంటుంది.

ఇమ్మానుయేలు అనే పదం యొక్క రెండవ ప్రయోగం (యెషయా 8:8) అదే సందర్భంలోని భాగమైయుంది. యూదా దేశమే ఇమ్మానుయేలని పిలువబడింది, అంటే, యూదులపై శిక్షను అమలుచేయునట్లు దేవునిచే ఆ దేశము సందర్శించబడుతుందట.

అలాగే, ఇమ్మానుయేలు (యెషయా 8:10) అను పదము యొక్క మూడవ ప్రయోగము, శ్రమయొక్క దుఃఖాన్ని ప్రకటించునదై, ముందు రెండు ప్రయోగాల యొక్క సెట్టింగ్‌లోనే యిదియు భాగమైయుంటుంది. కలత, కలవరాలతో కొట్టబడుతున్న యూదులు అష్షూరును ఓడించడానికి చేసే ఆలోచన వ్యర్థము, నిష్ప్రయోజనము; ఎందుకంటె, ఇదిగో, ఇమ్మానుయేలు! దేవుడు యూదాతో అణగ గొట్టే అన్యుల సైన్య రూపంలో ఉన్నాడు, మరియు దేవుని యొక్క తీర్మానాన్ని బహు తెలివైన యూదుల యుద్ధ పన్నాగం సహితం భంగం చేయలేదు.

పాత నిబంధనలో ఉపయోగింపబడిన ఇమ్మానుయేలు మూడింటిలో కొంతైనా ఇంపుగా కనిపించదు.

## మనలను దీవించడానికి దేవుడు మనకు తోడైయున్నాడు

కొన్ని లేఖన భాగాలు రెండు భావాలతో, ఒకటి దగ్గరది, మరొకటి దూరానిది, సంకల్పించబడినవైయున్నట్టు బైబిలు విద్యార్థులు ముందుగానే గమనించియుంటారు. ఈలాటి వాటిలో యెషయా 7:14ను మించిన ప్రఖ్యాతిగలది మరొకటి లేదు. ఆహాజు దినములలో ఇమ్మానుయేలని పిలువబడిన బాలుడు తాను ధరించిన పేరునుబట్టి, దేవుడు యూదాతో దాన్ని శిక్షించడానికి ఉన్నాడనే గురుతైయున్నాడు. ఏదియేలాగున్నా, ఎనిమిదవ శతాబ్దపు లేఖన భాగంలో మరొక ప్రెడిక్షన్ లేక భవిష్యత్ విషయము దాచబడింది. యోసేపు మరియల కాలంలో ఇమ్మానుయేలని పిలువబడే మరొక బాలుడు ఉదయిస్తాడు (మత్తయి 1:23). తాను ధరించిన పేరునుబట్టి మాత్రమేగాక, అతడు నిజంగా సూచనయైయుండేది వాస్తవమే ఎందుకంటె, ఆయనకు మానవ జాతికి సంబంధించిన తండ్రిలేదు. నిజంగా ఆయన "మనకు తోడైయున్న దేవుడే."

ప్రభువైన యేసుకు మానవ జాతికి సంబంధించిన తండ్రి ఉండియున్నట్టయితే, "దేవుడు మనకు తోడు" అనే ఇమ్మానుయేలు, వేరొక బాలునికంటె ఏ భావంలోనూ వ్యత్యాసం లేనివాడైయుండేవాడే. తల్లి తండ్రి యిద్దరు కలిగియున్న మామూలు కుమారులవలె ఉండి, తన ప్రత్యేకతను కోల్పోయి ఉండేవాడే. అందువలన, ఎనిమిదవ శతాబ్దంలో పేరు పెట్టబడిన వానికంటె, ప్రభువైన యేసును ఇమ్మానుయేలు, అని పిలవడంలో చాలా గొప్ప విషయం ఉంది. ఆహాజు దినములలో అజ్ఞాతంగా ఉన్న యువకుడు, తన మట్టుకు తాను ఏ ఏకైకత లేక ప్రత్యేకత కలిగినవాడు కాదు; దేవుడు తన ఉగ్రతతో సందర్శిస్తాడు అనేదానికి అతడు కేవలం సూచన మాత్రమే. యోసేపు దినములలో

ప్రఖ్యాతిగాంచిన యువకుడు, తనకుతానే ఏకైకతగలవాడై, తన పేరునుబట్టి ఆయన సూచనకు మించినవాడై ఉన్నాడు: అతడు మనుష్య రూపంలో సందర్శనమిచ్చిన దేవుని కుమారుడు.

ఆలోచనయొక్క రమ్యతలో మత్తయి 1:23లో ఉన్న ఇమ్మానుయేలు యొక్క మహిమకు యెషయా 7, 8, అనే యితర స్థలాల్లో కన్పించే ఇమ్మానుయేలుకు ఏ పోలికా లేదు. క్రొత్త నిబంధన ప్రయోగంలో, దేవుడు మనతో ఉండవచ్చింది, మనకు "తీర్పుతీర్చడానికి" కాదు (యోహాను 3:17); కాని "మనము ఆయన ద్వారా రక్షింపబడుటకే." పాత నిబంధనలో ఇమ్మానుయేలు అనే ప్రయోగం "దావీదు యింటివారికి" స్థానికమైన భావము మాత్రమే కలిగియున్నది (యెషయా 7:13); కాని క్రొత్త నిబంధన ప్రయోగము "సర్వలోకానికి" ప్రాముఖ్యమైనదైయుంది (1 యోహాను 2:2).

ఇదిగో, ఇమ్మానుయేలు! దేవుని తత్వము యొక్క మూర్తిమంతము శరీరాన్ని దాల్చింది. (హెబ్రీ. 1:3; యోహాను 1:14). ఆయన దేవుడైయుండి (దేవుని స్వరూపము గలవాడై యుండి) రక్తమాంసములను దాల్చినవాడై తన సొంత సృష్టి దగ్గరకు వచ్చాడు (యోహాను 1:1, 11; హెబ్రీ. 2:14). "దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది" (కొలస్సీ. 2:9), దేవుడు క్రీస్తునందున్నవాడు (యోహాను 10:37, 38; 14:10, 11, 20ఎ). "... దేవుడు వారి అపరాధములను వారిమీద మోపక, క్రీస్తునందు లోకమును తనతో సమాధానపరచుకొనుచు, ఆ సమాధాన వాక్యమును మాకు అప్పగించెను" అని చదువుతాం (2 కొరింథీ. 5:19).

సూచనలు

[1]భాషయొక్క మూలాన్ని బట్టి, *'almah* అంటే యౌవ్వన స్త్రీ లేక పెండ్లి అవ్వనీ; కాకపోనీ. (*'elem*, యువతి, 1 సమూ. 17:56; 20:22ల్లో), అయితే బైబిలు సందర్భాల్లో వివాహితురాలైన *'almah* కన్పించదు. "పెండ్లికాదగిన అయితే పెండ్లికాని" అనే నిర్వచనం పాత నిబంధనలోని ఏడు సందర్భాలకు వర్తిస్తుంది (ఆది. 24:43; నిర్గమ. 2:8; కీర్తన. 68:25; సామెతలు 30:19; పరమగీతములు 1:3; 6:8; యెషయా 7:14). (*'ishsha*, "అంటే స్త్రీ, భార్య" లేక *negebah*, "స్త్రీ" అనేదానికి బదులు) *'almah* అనే పదం ఉపయోగించడంలో సూచింపబడేదేమంటే, యెషయా 7:14లో వివాహంకాని బాలిక అని. ఏదియేమైనా, దీన్నిబట్టి, ఆహాజు దినాలకు కన్య గర్భవతి యౌతుందనే ప్రవచనం ఉందని కాదు. యెషయా మాట్లాడినప్పుడు అతడు తెలిపిందేమంటే, కన్యగానున్న ఒక యువతి తల్లియౌతుంది. మరియ యోసేపుల కాలం విషయం వేరే. మత్తయి 1:23కు కన్యకు జన్మించినదానికి తక్కువైన వివరణ సందర్భానికి న్యాయం చేకూర్చదు. (కొన్ని సార్లు పదాలు అరుదైన ప్రయోగాలు కలిగియుంటాయి. కన్యత్వానికి ప్రత్యేకించబడినవన్నట్టు సాధారణంగా తలంచబడేవి, కన్యకలు కాని ఉపయోగించబడ్డాయి, యోవేలు 1:8; ఆది. 34:3; LXX.)